క్లుప్తంగా

హాల్‌టికెట్ల పంపిణీ



పెదముత్తేవి(మొవ్వ): మొవ్వ మండలం పెదముత్తేవిలోని శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార్ సంస్కృతోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కరస్పాండెంట్ ముముక్షుజన మహాపీఠాధిపతులు శ్రీమాన్ గౌరకృష్ణ గురుదేవుల చేతుల మీదగా విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో సరస్వతీ దేవి పూజ చేయించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పూర్వ హెచ్‌ఎం కోసూరు ఆదినారాయణ రావు, దోనేపూడి దయాకర్, హెచ్‌ఎం మాధవి పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు

గుడివాడరూరల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్‌శాఖ అన్ని చర్యలు చేపడుతుందని టూటౌన్ సీఐ ఎంవీ దుర్గారావు పేర్కొన్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కవాతును శుక్రవారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్‌శాఖ అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నాగరాజు, కేంద్ర బలగాలు, టూటౌన్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్, న్యూట్రిషియన్ ఫుడ్‌పై అవగాహన

పామర్రు: అంగన్‌వాడీల్లోని చిన్నారుల ఆరోగ్యం, వారికి అందించే న్యూట్రిషియన్ ఫుడ్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన ఉండాలని ఐసీడీఎస్ సీడీపీఓ వి.భానుశ్రీ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఐసీడీఎస్, మురళీ కృష్ణ ట్రస్టు వారి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపామన్నారు. మండలంలోని ఎంపిక చేసిన ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మురళీ కృష్ణ ట్రస్టు ప్రోగ్రాం మేనేజర్ గ్రేస్, ఎనలీసా పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు బహుమతులు

గుడివాడ టౌన్: పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో మెలకువలు, పరీక్ష విధానం తెలియజేసేందుకు స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌ఎఫ్‌ఐ), యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం అనే పేరుతో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. పట్టణంలోని మున్సిపల్ , ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన 1,000 మందికి ఈ పరీక్షలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారికి బహుమతులు, జ్ఞాపికలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి సమీర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ. లక్ష వితరణ



గుడివాడ టౌన్: స్థానిక శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం (పెద్ద శివాలయం) అభివృద్ధి పనులకు భక్తులు రూ. 1,00,116లు వితరణగా ఇచ్చినట్లు ఆలయ ఈఓ నగరాజన్ షణ్ముగం శుక్రవారం తెలిపారు. పట్టణానికి చెందిన కోడూరి నిర్మల ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాం బాబు, పాలక మండలి చైర్మన్ వెంటేశ్వర రావుకు ఈ వితరణ అందజేసినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తోట్లవల్లూరు: మండలంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.కృష్ణానాయక్ తెలిపారు. తోట్లవల్లూరు, పాములలంక, దేవరపల్లి, పెనమకూరు, యాకమూరు సబ్‌స్టేషన్లలో సాంకేతిక మరమ్మతులు, విద్యుత్ లైన్ల పనుల కారణంగా ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

వార్షికోత్సవాలతో విద్యార్థుల్లో ఉత్సాహం

మొవ్వ: పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు వేమూరి పరిశుద్ధరాజు పేర్కొన్నారు. మొవ్వలోని శ్రీ మండవ కనకయ్య జెడ్పీ పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహించి, విజేతలకు పరిశుద్ధ రాజు, పీఎంసీ చైర్మన్ వేమూరి అమ్మిణీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం సాంబశివరావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ అభివృద్ధే లక్ష్యం

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: టిడ్కో గృహాలు, జగనన్న కాలనీ ఏర్పాటు చేసిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభించామని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. స్థానిక టిడ్కో గృహాల వద్ద గల రిజర్వుడ్ స్థలంలో రూ.1.5 కోట్లతో మాల్ ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మాల్ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ డ్వాక్రా మహిళలు హోల్‌సేల్, రిటైల్ వ్యాపారాలు చేసుకునేందుకు వెసులుబాటు ఉందన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. ఇక టిడ్కో ఇళ్లకు సంబంధించి నీటి సమస్య, విద్యుత్ సమస్య ఉందన్నారు. అందుకు సంబంధించి రూ.3 కోట్లతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పది రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

ఇక్కడ ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిందని, చిన్న కనెక్షన్ల సమస్య ఉందన్నారు. రూ.18 కోట్లతో పంపుల చెరువు వద్ద నుంచి నేరుగా వాటర్ ట్యాంక్ నింపేందుకు పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. టిడ్కో గృహాల్లో పెద్ద సంఖ్యలో నివాసాలు పెరగడం వలన శానిటేషన్ సమస్య కూడా ఇక్కడ ప్రారంభమైందన్నారు. సమస్యను పరిష్కరించడానికి 30 మంది శానిటేషన్ సిబ్బంది, ఐదుగురు ప్లంబర్లను అదనంగా నియమిస్తున్నామన్నారు. టిడ్కో సంస్థ వీరిని ఏర్పాటు చేసేలా చర్చించినట్లు తెలిపారు. పనివారితో పాటు ఒక ఇంజినీర్‌ను కూడా ఇక్కడ నియమిస్తామన్నారు. దీంతో పాటు ప్రతి బ్లాక్‌లో ఒక కమిటీ ఏర్పాటు చేసి, అధ్యక్షకార్యదర్శులను నియమిస్తామన్నారు. వారి పర్యవేక్షణలతో సమస్యలు అధికారుల దృష్టికి చేరతాయన్నారు. అదేవిధంగా మూడు సచివాలయాలు, ఒక పాఠశాల, ఒక పోలీస్‌స్టేషన్, ఒక కమ్యూనిటీ హాలు నిర్మిస్తున్నామన్నారు. ఇక్కడ టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలో మొత్తం 16 వేల కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. వీరికి కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మట్టా నాగమణి, నాయకులు పాలేటి చంటి, శేషగిరిరావు, అల్లం రామ్మోహనరావు, షేక్ బాజీ, అలీ బేగ్, బాబి, మాదాసు వెంకటలక్ష్మీకుమారి, వీరెల్లి నరసింహారావు, అడపా పండు, మచ్చా పద్మ తదితరులు పాల్గొన్నారు.



మాల్ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

సమస్యలు ఆలకిస్తూ.. పరిష్కరిస్తూ

13వ రోజుకు చేరిన గుడ్ మార్నింగ్ కైకలూరు

కైకలూరు: ప్రజా సమస్యలను ఆలకిస్తూ.. పరిష్కరిస్తూ గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమం శుక్రవారానికి 13వ రోజుకు చేరింది. కైకలూరు 4, 3 వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. పెద్ద మసీదు సమీపంలో రూ.5 లక్షల సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరో పర్యాయం అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, జిల్లా ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ రఫీ, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శులు జాన్ విక్టర్, పాట్రిక్ పాల్, నాయకులు కొండరాజు, కాసులు, బూరుబోయిన మోహనరావు, మహ్మద్ గాలిబ్ బాబు, కన్నా రమేష్, ఉండ్రమట్ల ఏసు, నిమ్మల సాయి పాల్గొన్నారు.



'గుడ్ మార్నింగ్ కైకలూరు'లో ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

నేడు వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

గుడివాడ టౌన్: రానున్న అసెంబ్లీ ఎన్నికల సమరానికి గుడివాడ వైఎస్సార్ సీపీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఎన్నికల సంగ్రామంలో భాగంగా స్థానిక ఏలూరు రోడ్‌లో సింధూర థియేటర్ పక్కన వైఎస్సార్‌సీపీ కార్యాలయం సుందరంగా ఏర్పాటు చేశారు.

శనివారం ఉదయం 11 గంటలకు పార్టీ కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

గుడివాడరూరల్: వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ పేర్కొన్నారు. లింగవరంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ఉదయం ఏలూరురోడ్‌లోని సింధూర థియేటర్ పక్కన గుడివాడ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారని తెలిపారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడమే ప్రధాన లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక బాపూజీ పేటలో పలు సీసీ రహదారులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపూజీ పేటలో నాలుగు సీసీ రోడ్లను నిర్మించి ప్రారంభించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూరిందన్నారు. రానున్న కాలంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రజలందరూ మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, విజయవాడ కృష్ణామిల్క్ యూనియన్ ట్రస్టు బోర్డు జిల్లా సభ్యుడు కృష్ణారెడ్డి, ఆర్బీకేల మండల అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు అప్పిరెడ్డి, మాధవరెడ్డి, భాస్కరరెడ్డి, రాకేష్, సింహాచలం, వెంకట నాంచారయ్య, పీఆర్ డీఈఈ శ్రీనివాస్, ఏఈఈ ధర్మయ్య పాల్గొన్నారు.



బాపూజీ పేటలో సీసీ రోడ్డును ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

జగనన్న పాలనలోనే పేదలకు ఆర్థిక భరోసా

ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి జగనన్నతోనే పేదలకు అన్నివిధాల పూర్తి భరోసా దక్కుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. ఊటుకూరు శివారు నారాయణపురం, ప్రొద్దుటూరు గ్రామాల్లో ఆయన శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కైకలూరు అసెంబ్లీ, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న డీఎన్నార్, కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, నాయకులు మోట్రు ఏసుబాబు, నాయకులు అల్లాభక్షు, దివి సతీష్, ఆంజనేయులు, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు

ముదినేపల్లి రూరల్: సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలన్నీ ప్రజల ముంగిటకే అందుబాటులోకి వచ్చినట్లు ఎంపీపీ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని గురజలో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలితో పాటు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎమ్మెల్యే డీఎన్నార్ కోడలు దూలం స్వాతి ప్రారంభించారు. సర్పంచ్ మంచాల సరస్వతీ, సొసైటీ అధ్యక్షుడు మేడూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీసీరోడ్లు ప్రారంభం

ముదినేపల్లి అంబేడ్కర్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, దూలం స్వాతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జంపాన కోటయ్య, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, కారే గౌతమ్, దండేపూడి చిన్నీ, పాగోలు విజయ్, రాచూరి కుమార్, కొల్లి నాని పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ

మహిళపై కత్తితో దాడి

పెదపారుపూడి: మినుము తీత కూలీలు తీసుకొచ్చే మహిళా మేస్త్రీపై ఓ వ్యక్తి దాడి చేసి చేయి నరికిన సంఘటన మండలంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు అనకాపల్లి జిల్లా చేరికొండ మండలం తిరువళ్ల గ్రామానికి చెందిన జూరెడ్డి దేవి కొన్ని సంవత్సరాలుగా మండలంలోని పలు గ్రామాల్లో మినుము తీత పనులకు మహిళా కూలీలను పంపిస్తుంటుంది. ప్రస్తుతం అప్పికట్ల గ్రామంలో ఉంటూ కూలీలను తీత పనులు పంపిస్తోంది. గతంలో మండలంలోని రావులపాడు గ్రామంలో దేవి కూలీలను తీసుకొచ్చి అక్కడే ఉండేది. గ్రామంలో నివాసం ఉంటున్న తోట శ్రీనివాసరావు అనే వ్యక్తి పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధంగా మారింది. ఈ సంవత్సరం తీత పనుల కోసం అప్పికట్లలో ఉంటుంది. విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు దేవి వద్దకు వెళ్లిమాట్లాడగా ఆమె మాట్లాలేదు. సాయంత్రం పనులు ముగించుకుని వెళ్లుతుండగా అప్పికట్ల–జువ్వనపూడ పొలిమెర వద్ద ఉన్న శ్రీనివాసరావు కత్తితో దాడి చేశాడు. దీంతో ఆమె చెయి తెగిపోయింది. దేవిని స్థానికులు గుడివాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టుకు తరలించినట్లు ఎస్‌ఐ రాజు పేర్కొన్నారు.

పౌరసత్వ చట్ట సవరణను రద్దు చేయాలి

తోట్లవల్లూరు: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ చట్ట సవరణను వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం ప్రకాశరావు డిమాండ్ చేశారు. తోట్లవల్లూరులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి

గుడివాడ టౌన్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున పోటీచేస్తున్న మన నాయకుడు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) విజయానికి కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందివాడ, గుడ్లవల్లేరు యువజన విభాగం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, లబ్ధిదారులు పొందుతున్న లాభాలను వారికి వివరించాలన్నారు.

ప్రకృతి సేద్యంపై శిక్షణ

ముదినేపల్లి రూరల్: బొమ్మినంపాడు కొత్త దళితవాడలో ప్రకృతి సేద్యంపై కృషి సఖి పేరుతో శుక్రవారం డ్వాక్రా మహిళలకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌చార్జి గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో కిచెన్‌గార్డెన్స్ ప్రయోజనాలను వివరించారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లి, ముదినేపల్లి మండలాల పరిధిలో ఎంపిక చేసిన వీఓఏలకు ప్రకృతి వ్యవసాయ కృషిసఖీ 3వ రోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం మండల ఇన్‌చార్జి గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో కొర్లపాడులో నిర్వహించారు. మండల ఇన్‌చార్జిలు గౌతమ్‌కుమార్, నాగవిజయ, సీసీ నాగలక్ష్మి, వీఓఏలు నాగరాణి, బ్యూలారాణి, అశ్వినీ, జయలలిత, కుసుమ, ధనలక్ష్మి, ఐసీఆర్పీ నాగరాణి పాల్గొన్నారు.

రైతు బజారు ఉద్యోగులకు సత్కారం

గుడివాడ టౌన్: వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రైతు బజారు ఉద్యోగులను శుక్రవారం సత్కరించారు. అనంతరం రైతు బజారు వినియోగదారులకు వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించారు. క్లబ్ అధ్యక్షుడు శివరామకృష్ణ, కార్యదర్శి కోనా రామారావు, కోశాధికారి కె. రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దింట్లమ్మ జాతర

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతర శుక్రవారానికి 5వ రోజుకు చేరుకుంది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచ హారతులు నిర్వహించారు. సమీప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అమ్మను దర్శించుకున్నారు. అమ్మవార్లకు వస్త్రాలంకరణ పుష్పాలంకరణ, ఉచిత ప్రసాద దాతలుగా ఆటపాక గ్రామానికి చెందిన వేగేశ్న ప్రసాద్‌రాజు, గణపవరానికి చెందిన రుద్రరాజు పుల్లంరాజు దంపతులు వ్యవహరించారు. ఆలయ ఈఓ కేవీ గోపాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎన్నికల నియమావళిని అందరూ తెలుసుకోవాలి

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల నియమావళిని అన్ని పార్టీల అభ్యర్థులు తెలుసుకోవాలని కైకలూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, శిక్షణా కలెక్టరు శ్రీపూజిత చెప్పారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలో అన్ని పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నిర్వహణ, నిబంధనలపై శుక్రవారం అవగాహన కల్పించారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంటానని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. మేడూరు శివారు జువ్వలపాలెంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు సర్పంచ్ గొర్కెపూడి స్వర్ణలతతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, లేదా అని మహిళలను ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఎమ్మెల్యే ప్రశ్నించగా అంతర్గత రోడ్డును పూర్తి చేయాలని జువ్వలపాలెం వాసులు కోరారు. వెంటనే పనులు ప్రారంభించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అగినపర్రు వెళ్లి పార్టీ నాయకులు బొబ్బా వెంకట రామారావును పరామర్శించారు. ధాన్యం డబ్బులు త్వరితగతిన పడేలా ఉన్నతాధికారులతో మట్లాడాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

అంతర్గత రోడ్లకు శంకుస్థాపన

ధూళిపూడిపాలెం, ముత్రాసిపాలెం, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల్లో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. శ్రీరంగపురంలో నిర్మించిన సీసీ రోడ్డును, కపిలేశ్వరపురంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ ఎంపీటీసీలు మరీదు , కంచర్ల తో కలిసి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, సర్పంచ్‌లు దిమ్మెట పద్మావతి, బులా నాగమణి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, రాజ్యలక్ష్మి, అంకకుమారి, నాయకులు యేసుగ మస్తాన్‌రావు, గొర్కెపూడి బుజ్జి, ఆనంద్, నారగాని రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, అక్కినేని సతీష్, పీఆర్ డీఈ శ్రీనివాసరావు, కార్యదర్శులు స్వామి, విద్యాధర్ పాల్గొన్నారు.



జువ్వలపాలెంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్

కలిసి తిరుగుతూ.. కత్తులు దూస్తూ..

- గుడివాడ టీడీపీలో కలవని నేతలు
- వెనిగండ్లను ఓడిస్తానంటూ రావి వ్యాఖ్యలు
- బహిరంగ వ్యాఖ్యలతో నేతల మధ్య పెరిగిన దూరం

గుడివాడరూరల్: ఆ ఇద్దరు నేతలు నిన్నటి వరకూ నువ్వా నేనా..అన్నట్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సీటు కోసం పోటీ పడ్డారు. అధిష్టానం సీటు వ్యవహారం తేల్చటంతో ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారు. కానీ వారి మనసులు మాత్రం కలవలేదు. తనను కాదని అభ్యర్థిత్వం ఖరారు చేసినందుకు ఆ అభ్యర్థి ఓటమికి శాయశక్తులా కృషి చేస్తానంటూ మనసులో మాట బహిరంగంగా మరో నేత చెప్పేశాడు. నియోజకవర్గ శ్రేణులకు దిశానిర్దేశం చేసేలా దుమారం రేపిన ఈ వ్యాఖ్యలకు గుడివాడ నియోజకవర్గం వేదికైంది. వివరాల్లోకి వెళితే.. రానున్న ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రామును తప్పనిసరిగా ఓడించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో గుడివాడ పట్టణంలోని 27వ వార్డు బేతవోలులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ శ్రేణుల్లో అలజడి సృష్టించింది. గుడివాడ టీడీపీ అభ్యర్థి సీటు కోసం రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము పోటీ పడ్డ సంగతి తెలిసిందే. అధిష్టానం తాజాగా విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో గుడివాడ సీటును వెనిగండ్ల రాముకు కేటాయించింది. అధిష్టానం ఆదేశాలతో ఇరువురు నేతలు కలిసే కార్యక్రమాలు సాగిస్తున్నారు. పైకి మాత్రం ఇద్దరూ కలసి ఇంటింటికీ తిరుగుతున్నా లోలోపల కత్తులు దూసుకుంటున్నారు. ఎలాగైనా వెనిగండ్ల ఓటమి లక్ష్యంగా శాయశక్తులా పనిచేస్తానంటూ రావి చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. ఈ వ్యాఖ్యలు వెనిగండ్ల కూటమిని కంగారు పెడుతున్నాయి. రావి వర్గం చేసే దాడి, తెరవెనుక రాజకీయాలను ఎలా తిప్పికొట్టాలో అనే ఆత్మరక్షణలో రాము వర్గం పడింది. ఇప్పటికే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ సామాజిక వర్గాల వారీగా ప్రజలకు తాయిలాలు పంచుతున్న వెనిగండ్లకు రావి వ్యాఖ్యలు పొగబెడుతున్నాయని ఆ పార్టీలో చర్చ సాగుతోంది. గత ఎన్నికల్లో టికెట్ ఆశించి రావి భంగపడ్డారు. ఈసారి తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని రావి ప్రకటించుకుని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. అధిష్టానం మాత్రం ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాముకే సీటు ప్రకటించి మరోసారి రావికి మొండి చేయి చూపించింది. దీంతో తనవర్గం వద్ద రగిలిపోయిన రావి పైకి మాత్రం రామును గెలిపిస్తానని చెబుతున్నప్పటికీ చేసేది లేక రాముతో కలిసి కార్యక్రమాల్లో కలిసి తిరుగుతున్నారు. అయితే లోపలమాత్రం రామును ఎలాగైనా ఓడించాలనే పట్టుదలతో ఉన్నట్లు మరోసారి రుజువైంది.

టీడీపీలో ప్రకంపనలు

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రానున్న ఎన్నికల్లో వెనిగండ్ల రామును ఎలాగైనా ఓడించాలని బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు నియోజకవర్గ టీడీపీలో ప్రకంపనలు రేపుతోంది. పైకిమాత్రం రామును గెలిపించాలని చెబుతున్న రావి లోపలమాత్రం రాము ఓటమిని కోరుకుంటున్నారు. నోట్ల కట్టలతో పార్టీ టికెట్ తెచ్చుకున్నంత మాత్రాన సరిపోదని పాత నాయకులని కలుపుకోవాలని, కేవలం డబ్బు ఇచ్చి వెంట తెచ్చుకున్న మనుషుల వల్ల ఉపయోగం లేదని ఆ పార్టీ నాయకులే బహిరంగ వ్యాఖ్యలు రావి అంతరంగానికి దర్పణం పడుతున్నాయి. రావి చేసిన వ్యాఖ్యలతో రాము ఓటమి ఖాయమైందన్న సందేశం అధిష్టానానికి చేరింది.



బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో వెనిగండ్లను ఓడిస్తానంటున్న రావి (ఫైల్)

అభివృద్ధిని చూసి ఆదరించండి

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను చూసి మరో పర్యాయం వైఎస్సార్ సీపీని ఆదరించి ఘన విజయం అందించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి మండలం గుర్వాయిపాలెంలో రూ.9 లక్షల నిధులతో మైక్రో వాటర్ ఫిల్టర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.30 కోట్లతో అదనపు గదులను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో 80 మంది మహిళలకు రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ ఎంపీపీ చందన ఉమామహేశ్వరావు, జెడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మీ, సర్పంచ్ బత్తిన ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ గోదావరి సత్యనారాయణ, నాయకులు చెంచురామారావు, నాగలక్ష్మీ, మసీ ముక్కు వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, భగవాన్, పెరుమాళ్ళ మల్లయ్య స్వామి, కట్టా లక్ష్మణరావు, పేటేటి వివకానంద, యాళ్ల జీవరత్నం పాల్గొన్నారు.

మత్స్యశాఖ పథకాలు రైతులకు మేలు

కైకలూరు: మత్స్యశాఖ పథకాలు ఆక్వా రైతులకు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. స్థానిక మత్స్యశాఖ కార్యాలయం వద్ద ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనలో రూ.21.62 లక్షల విలువ కలిగిన ఆక్వా ఉత్పత్తుల లైవ్ ట్రాన్స్‌ఫర్ వాహన తాళాలను లబ్ధిదారుడు కోటి శ్రీనివాసరావు శుక్రవారం అందించారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ జహీర్, కాసులు, తులసి పూర్ణ, ఫిషరీస్ ఏడీ చాంద్ బాషా, ఎఫ్‌డీఓ భవిత పాల్గొన్నారు.

మసీదుకు శంకుస్థాపన

కైకలూరు: వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్ జిల్లాలోనే గేటెడ్ కమ్యూనిటీ కాలనీ తరహాలో ఉంటుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్థానిక గ్రీన్ విలేజ్‌లో ముస్లిం సోదర కుటుంబాల నిమిత్తం మసీదు నిర్మాణానికి శంకుస్థాపన శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అన్ని మతాలకు చెందిన మందిరాలు గ్రీన్ విలేజ్‌లో ఉన్నాయని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలాలను పంపిణీ చేశామన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హమీద్, రఫీ, అల్లాబక్షు, నాయుకులు ఆసిఫ్‌పాషా, అసాని ఖాన్, ఫిర్దోస్ ఖాన్, మహ్మద్ జిలాని, అమిర్‌బాషా, మహ్మద్ ఖరీమ్, మహ్మద్ రఫీ బాషా పాల్గొన్నారు.



గుర్వాయిపాలెంలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే డీఎన్నార్

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. వేమవరప్పాడులో ప్రజా ఆశీర్వాదయాత్ర శుక్రవారం కొనసాగించారు. ఏలూరు పార్లమెంటు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించి కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

కైకలూరు: ప్రజలందరికీ మంచి చేశాం, మరో పర్యాయం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు విజయం చేకూర్చి ఆశీర్వదించాలని ఆయన సతీమణి వీరాకుమారి ప్రజలను కోరారు. పల్లెవాడ గ్రామంలో పర్యటించి ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.